మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

జోగులాంబ జిల్లాలో
ప్రశాంతంగా నీట్ పరీక్ష

గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 4,ప్రభాతవార్త: జాతీయస్థాయిలో నిర్వహించే నీట్-యూజీ 2025 పరీక్ష ఆదివారం జిల్లాలోప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. 3 కేంద్రంలో నీట్ పరీక్ష నిర్వహణ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్,ఎస్పి నీట్ పరీక్షకు 1,005 మంది హాజరు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ బి.యం. సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 1,029 మందిలో 1,005 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు,24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 03 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేష్,ప్రిన్సిపాల్స్,సంబంధిత అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

వేసవిలో వడదెబ్బ తగలకుండా
జాగ్రత్తలు పాటించాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి,మే4 ప్రభాతవార్త: వేసవిలో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వేసవికాలం ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయటపనికి వెళ్లే వాళ్లే కాకుండ ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు సైతం వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఉదయం నుండి 12 గంటల లోపే బయటి పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే నెత్తికి టోపి లేదా గొడుగు వెంట తీసుకువెళ్లాలి అన్నారు. వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందనీ వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు తీసుకోవడం, తేలికైన దుస్తులు ధరించడం చాలా ముఖ్యమన్నారు. పిల్లలు వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకూడదనీ వీలైనంత వరకు ఇంట్లోనే ఉండటం మంచిదని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సగరులకు
ఆదర్శం భగీరథుడు

- ఘనంగా భగీరథ జయంతి
- సగర సంగం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- సగర సంగం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీను

భగీరథుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 04 ప్రభాతవార్త:భగీరథ జయంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ర్యాలీతో పాటు జయంతి ఉత్సవాలు సగర సంగం జిల్లా అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం భగీరథ జయంతిని పురస్కరించుకొని బైక్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలితో పాటు హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాలలో భగీరథ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సగర సంగం కార్యాలయం నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు, హౌసింగ్ బోర్డు నుండి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా భగీరథ జయంతిని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన భగీరథ జయంతి కార్యక్రమంలో సగర సంఘం బాధ్యులు, ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అదేవిధంగా సగర సంగం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గట్టు శీను ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లం రాములు, రాష్ట్ర మహిళా సంఘం జనరల్ సెక్రెటరీ అతి నారపు విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మొల్ల బాబు సాగర్, కొమ్ముల బాలయ్య మేస్త్రి, సూరంపల్లి సుధాకర్, కొమ్ముల శీను, తిరుపతయ్య మేస్త్రి, బాబు మేస్త్రి, శైలు సాగర్, చిలుక పర్వతయ్య, అతినారపు వెంకటేష్ సాగర్, స్వామి సాగర్, యుగంధర్,పాండులతోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు మండల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితర సగర బంధువులు పాల్గొన్నారు.

అలంపూర్ అభివృద్ధికి
పాలకుల అడ్డు..?

అద్దె భవనంలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం

అలంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధిలోవెనుకబడి పోతుందని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సిన పాలించిన పాలకులే అడ్డుపడుతున్నారని ఆరోపణలు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా ఉంది. 1952లో అలంపూర్ నియోజకవర్గం ఏర్పాటు కావడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అలంపూర్ అభివృద్ధి కాకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న సామెతగా చెప్పవచ్చు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అయినా అభివృద్ధి చెందుతుందని అలంపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉన్న ప్రజలు చర్చించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 11 సంవత్సరాలు అవుతున్న పది సంవత్సరాలు పాలించిన ఎమ్మెల్యేలు అలంపూర్ణ అభివృద్ధి చేయాలని ఆకాంక్ష ఏ ఒక్కరికి లేకపోవడం శోచనీయం. నియోజకవర్గ కేంద్రంలోని ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాన్ని అలంపూర్ లో ఏర్పాటు చేయకుండా ఇతర మండలాలకు తరలించుకుపోయి అలంపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని ఎడారిగా మార్చిన పాలకులు తమ స్వావలంబన కొరకు అలంపూర్ను అభివృద్ధి చేయకుండా చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో అలంపూర్ ఒకటి ప్రతి నియోజకవర్గానికి మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలు ఆ నియోజకవర్గంలోనే పాలించిన నాయకులు దృష్టి సారిస్తారు. కానీ అలంపూర్ నియోజకవర్గ కేంద్రాన్ని పాలించిన పాలకులు ప్రభుత్వ కార్యాలయాలను అలంపూర్లో ఏర్పాటు చేయకుండా, నాయకులు తమకు ఇష్టం వచ్చినట్లు కార్యాలయాలను వేరే మండలాలలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరిగింది. అలంపూర్ నియోజకవర్గ కేంద్రానికి మంజూరైన డిగ్రీ కాలేజీ, సీఐ కార్యాలయం, వంద పడకల ఆసుపత్రి, ఐటిఐ కాలేజీ, గురుకుల పాఠశాల, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రభుత్వ కార్యాలయాలు అలంపూర్ కేంద్రంలోని ఏర్పాటు చేయకుండా నాయకులు అభివృద్ధిని అడ్డుకోవడం జరిగిందని నాయకులపై అలంపూర్ ప్రజలు మండిపడుతున్నారు.

అలంపూర్ మే 4, ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన ఆఫీసులు తరలింపు
కార్యాలయాలకు స్థలం లేదాని పుకార్లు అందుబాటులో 43 ఎకరాలు

అభివృద్ధి పై మాట్లాడుతున్న ప్రజలు

జోగులాంబ గద్వాల జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన గద్వాల అలంపూర్ ఉన్నాయి. గద్వాల నియోజకవర్గ కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అక్కడి పాలకులు ఏర్పాటు చేసే విధంగా అన్ని విధాల గద్వాల నియోజకవర్గాన్ని అభివృద్ధికి పాలించిన పాలకులు ఎంతో కృషి చేశారు. కానీ ఆలంపూర్ నియోజకవర్గం ఇక్కడ పాలించిన పాలకులు అలంపూర్ను అభివృద్ధి చేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లు నాయకులు ముందుకెళ్లారు అని చెప్పవచ్చు. అలంపూర్ నియోజకవర్గానికి మంజూరు అయితే నాయకులు అలంపూర్ లో ఏర్పాటు చేయకుండా వేరే మండలంలో ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేశాడని ఆరోపణలు ఆ నాయకులపై ప్రజలు గుర్రుమంటున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏమాత్రం సహకరించలేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే జోగులాంబ అమ్మవారి శక్తి పీఠానికి 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తానని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఏర్పడి పది అధికారంలో ఉన్న అలంపూర్కు ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వలేకపోయిందని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పాటు అయిపోయిన అలంపూర్ అభివృద్ధిపై దృష్టి సారిస్తలేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. 43 ఎకరాలు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంది : 2009 అక్టోబర్ రెండవ తేదీన అలంపూర్కు బీభత్సమైన వరదలు రావడంతో సర్వం కోల్పోయిన అలంపూర్ ప్రజలు అలంపూర్ పట్టణంలో వదిలి కట్టుబట్టలతో ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకొని బయటకు రావడం జరిగింది. అప్పటి వరద బాధితుల కొరకు అప్పటి ప్రభుత్వం 43 ఎకరాల పొలమును కొని బాధితులకు ఇల్లు కట్టేయాలని ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ 16 సంవత్సరాలు అవుతున్న నేటికీ అప్పులను పాలిస్తున్న నాయకులు ఆ పొలం పై దృష్టి సారించలేదని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నుండి అలంపూర్ మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలను 43 ఎకరాలలో ఏర్పాటు చేస్తే అలంపూర్ అభివృద్ధికి ముందుకు దూసుకు వెళ్లే విధంగా ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పాలిస్తున్న నాయకులు ఆలంపూర్ అభివృద్ధిపై దృష్టి సారించి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అభివృద్ధిని చేయాల్సిన బాధ్యత ప్రస్తుతం పాలిస్తున్న నాయకులపై ఎంతైనా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అలంపూర్ అభివృద్ధి చేయాల్సిన బాధ్యత పాలకులకు ఉంది :

అలంపూర్ నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అభివృద్ధి జరుగుతుందని ఆశిం చాం. ఎలాంటి అభివృద్ధి చేయలేదు. అలంపూర్లో ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాలను అన్ని నాయకులు తరలించకపోయారు.

వెంకటేశ్వర్లు ,
వివేకానంద యూత్ అధ్యక్షుడు

నేటికీ వరద బాధితులకు న్యాయం జరగలేదు :

అలంపూర్కు వరదలు వచ్చి 16 సం వత్సరాల అవుతు న్న వరద బాధి తులకు ఎలాంటి న్యాయం జరగలే దు. వరద బాధితులకు ఇల్లు నిర్మిస్తా మని 43 ఎకరాల ప్రభుత్వం సేకరించిం ది. కానీ నేటికీ వాటిలో ఒక గృహం కూడా నిర్మించలేదు. టిఆర్ఎస్ ప్రభు త్వంలో అన్ని విధాల అన్యాయం జరి గింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ఈ ప్రభుత్వంలో నైనా అల్లంపూర్ అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుతున్నారు తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారు ఈ ప్రాంతంలో వెలిశారు.అన్ని పార్టీల నాయకులు అభివృద్ధి ముందుకు వెళ్లడానికి కృషి చేయాలి.

సంజీవ నాయుడు

ప్రశాంతంగా ముగిసిన "నీట్" పరీక్ష

13 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
4454 మంది అభ్యర్థులకు గాను 4338 మంది అభ్యర్థులు హాజరు .. 116 మంది గైర్హాజరు ..
పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 4 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లాలో ఆదివారం 13 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన నీట్(యుజి) 2025 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రం యెనుగొండలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ,ఎన్.టి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మహాత్మా జ్యోతి బా పూలే బి.సి.గురుకుల పాఠశాల, హన్వాడ, డాబిఆర్ఆర్ డిగ్రీ కళాశాల,జడ్చర్ల, ఎంవిఎస్ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ మోడల్ బేసిక్ స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నీట్ పరీక్ష నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.పరీక్ష నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని తెలిపారు. జిల్లాలో మొత్తం 4454 మంది అభ్యర్థులకు గాను 4338 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు, 116 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 13 పరీక్ష కేంద్రాలలో నీట్ పరీక్ష శాంతియుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించబడిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సురేందర్ అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

భగీరథ మహర్షి
స్ఫూర్తిని కొనసాగిద్దాం

భగీరథ మహర్షి జయంతి వేడుకలో అదనపు కలెక్టర్ మోహనరావు

మహర్షి వేడుకల్లో అదనపు కలెక్టర్ మోహనరావు, సంఘం నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 4 ప్రభాతవార్త: భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పద్మావతి కాలనీలో నిర్వహించిన వేడుకలలో మహర్షి భగీరథ విగ్రహానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ, సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. ఏదైనా కష్టమైన కార్యం సాధించాలంటే మహర్షి భగీరథుడి కృషిని ప్రస్తావిస్తూ, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిందిగా పెద్దలు సూచిస్తారని గుర్తు చేశారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి అభివృద్ధి శాఖ అధికారిణి ఇందిర, నగర పాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం ..

శ్రీ కురుమూర్తి స్వామి దర్శించుకున్న జిఎంఆర్ దంపతులు ..
ఘనంగా జిఎంఆర్ జన్మదిన వేడుకలు ..
దేవరకద్రలో మెగా వైద్య శిబిరం

చిన్న చింతకుంట, మే 4 ప్రభాతవార్త : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం దమగ్నపూర్‌లోని తన స్వగృహంలో తన మాతృమూర్తి పాదాలను నమస్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. అక్కడి నుంచి నేరుగా తమ ఇంటి దేవుడైన శ్రీ కురుమూర్తి స్వామిని ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అక్కడ వేద పండితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. కొండ దిగువన పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేకును కట్ కట్ చేశారు.జిఎంఆర్ దంపతులకు పార్టీ నాయకులు పూలమాలలు శాలువా లతో సత్కరించారు.అనంతరం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.అక్కడ ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. 398 మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. రికార్డ్ స్థాయిలో రక్తదానం చేసిన పార్టీ శ్రేణులను, అభిమానులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేసి అభినందించారు. ఈ వైద్య శిబిరంలో 1174 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు.వీరికి ఉచితంగా మందులు అందజేశారు.అనంతరం జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని అని తెలిపారు. నా జన్మదిన వేడుకకు కుటుంబ సభ్యులైన కార్యకర్తలందరూ పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

రక్తదాన చేసిన కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేసిన జిఎంఆర్

రెవెన్యూ సదస్సులను ప్రజలు
సద్వినియోగం చేసుకోవాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, మే 4 ప్రభాతవార్త: గోపాలపేట మండలంలో మే 5 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. మండలంలోని (9) గ్రామాల్లో రెండు రెవెన్యూ బృందాలు షెడ్యూల్ వారిగా గ్రామాలను సందర్శించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భూ సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తారు. అక్కడిక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను అక్కడే పరిష్కరించి మిగిలిన సమస్యలను మే 13 నుండి 20లోపు పరిష్కరిస్తారని తెలియజేశారు. గ్రామాల్లో ఉండే భూ సమస్యలు 1. పాసుబుక్‌లో సర్వే నెంబర్ ఎక్కలేదు (1ఎకొత్త రికార్డులలో ఎక్కలేదు (మిస్సింగ్), 1బి సర్వే నెంబర్ ఎక్కింది కానీ నా పేరు మీద రాలేదు, సర్వే నెంబర్ ఉంది పేరు ఉంది కానీ సంతకం కాలేదు (డిఎస్ పెండింగ్) 2ఎ నా పాసుబుక్‌లో ఉన్న -మిగతా3లో..

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బిజెపి కార్యకర్తలు

ఆత్మకూర్ మే 4 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గోపాల్ యాదవ్ మక్తల్ నియోజక వర్గం బిజెపి కో కన్వీనర్ రేచింతల శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణమ్మ అండదండలతో ఉమ్మడి ఆత్మకూరు మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని అదే స్ఫూర్తితో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు అనంతరం ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్ కుమార్ గౌడ్ బోరెల్లి రాము మేడేపల్లి మాసన్న నీలారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

పెబ్బేరు మే 4 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో మండల సాగర సంగం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఎమ్మార్వో ఆఫీస్ రోడ్ లో ఉన్న భగీరథ విగ్రహం దగ్గర పూల దండలు,కొబ్బరికాయలు కోట్టి స్వీట్ల పంపిణీ తో ఘనంగా నిర్వహించారు. సాగర సంగం నాయకులు మాట్లాడుతూ కఠోరమైన తపస్సుతో గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు మా కుటుంబ లతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని దీనికి గవర్నమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని నాయకులు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, జిల్లా అధ్యక్షులు మూడల తిరుపతయ్య ఉపాధ్యక్షుడు మోడల్ వెంకటేష్ సాగర్,పెబ్బెర్ అధ్యక్షులు గుంటి రాములు, కోశాధికారి వేముల రాజు,మండల అధ్యక్షులు గుంటి శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షులు దమయంతి, సునంద, పెంటన్న, వేమన్న, సురేష్,సుభాష్, రంగాపూర్, కంచరావుపల్లి, షాగాపూర్, సాగర సంగం సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. హిందూ జాగృతం సభ్యులు, పట్టణ ప్రముఖులు, వేమారెడ్డి, బోయ సత్తి, సత్యానంద రెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మహిళలకు అవగాహన కల్పిస్తున్న సఖి సెంటర్ సిబ్బంది

గద్వాల, మే 4,ప్రభాతవార్త :సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం గ్రామీణ అభివృద్ధి సేవా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది అయిన ఇన్‌చార్జ్ శోభారాణి, కేస్ వర్కర్ స్వాతి, ఐటీ ఉద్యోగి జుబేర్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ మంజుల కలిసి ప్రధాన్ మంత్రి కౌశల్ కేంద్రం (శిలీరీరీ)లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే ఐదు ముఖ్యమైన సేవలను వివరించారు. న్యాయ సహాయం మానసికసామాజిక కౌన్సిలింగ్, వైద్య సహాయం,అత్యవసర ఆశ్రయం, గరిష్ఠంగా 5 రోజులు,పోలీసు సాయంతో సహకారం, ఇతర సేవలలో 24,7 అందుబాటులో ఉన్న 181 మహిళా హెల్ప్‌లైన్, 100 ద్వారా పోలీసు సహాయం, మహిళల హక్కులపై అవగాహన కల్పించారు. ప్రజా స్థలాల్లో గానీ, ప్రైవేట్ స్థలాల్లో గానీ హింసకు గురైన మహిళలు నేరుగా సఖి సెంటర్‌ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మేనేజర్ శ్రీ అనిమి రెడ్డి పీఎంకే సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి మండల అధ్యక్షుల నియామకం

వెల్లడించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, మే 4 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన నూతన అధ్యక్షులను ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి పేర్లను ప్రకటించారు. పాలమూరు నియోజకవర్గం: హన్వాడ మండల నూతన అధ్యక్షుడిగా కొండ శివలింగం, పాలమూరు పట్టణం నార్త్ జోన్ అధ్యక్షుడు గా డి. లక్ష్మినారాయణ.

జడ్చర్ల నియోజకవర్గం: జడ్చర్ల గ్రామీణ మండల అధ్యక్షుడు రామకృష్ణ, బాల నగర్ మండల అధ్యక్షుడు పి.గోపాల్ నాయక్, నవాబ్ పేట మండల అధ్యక్షుడుగా సి.లక్ష్మినారాయణ.

దేవరకద్ర అసెంబ్లీ : కొత్తకోట గ్రామీణ మండలం అధ్యక్షులు సిహెచ్ నర్సింలు, భూత్పూర్ గ్రామీణ మండల అధ్యక్షులు జి.శ్రీనివాసులు, కౌకుంట్ల మండల అధ్యక్షుడు బి.రాజేందర్ రెడ్డి, చిన్నచింతకుంట మండల అధ్యక్షుడు దశరథ్‌లను ప్రకటించారు.

శేష జీవితం ప్రజాసేవకు అంకితమవ్వాలి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, మే 4 ప్రభాతవార్త : పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరి శేషజీవితం ఏదో రకంగా ప్రజాసేవకు అంకితం ఇవ్వాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు.ఆదివారం వనపర్తి పట్టణంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఎంపిఎస్ ఎన్టీఆర్ నగర్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే గులాబ్ రాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు గులాబ్ రాణితో పాటు భర్త మాజీ ఎంపిటిసి దామోదర్ దంపతులిద్దరికీ శాలువా, పూలమాలలతో సన్మానించారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ నుంచి అందించే బెనిఫిట్స్ అందించడంలో ఏదైనా జాప్యం జరుగుతే దానిని తన దృష్టికి తీసుకురావాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి సహయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం పదవి విరమణ పొందిన గులాబ్ రాణి దంపతులు ప్రజా సేవ చేయడానికి ముందుకు వస్తే తాను ఎల్లవేళలా సహకరిస్తానని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

బిజెపి నాయకుల ఆధ్వర్యంలో డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు

వనపర్తి రూరల్, మే 4 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ పుట్టినరోజు వేడుకలను వనపర్తి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి చెందిన డీకే అరుణమ్మ రాజకీయ అరంగేట్రంలో జడ్పిటిసి స్థాయి నుండి ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా, పాలమూరు ఎంపీగా విజయం సాధించి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వంలో మహిళా సాధికారత కమిటీ సభ్యురాలిగా, వక్ఫ్ సవరణ బిల్లు జెపిసి సభ్యురాలుగా కీలక భూమిక నిర్వహిస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిజెపి పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆపదలో ఆదుకునే పెద్దదిక్కుగా ఉంటూ అధికార పార్టీకి ధీటుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ డీకే అరుణమ్మ మహిళ లోకానికి స్ఫూర్తిగా నిలిచి భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో అగ్రస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, జ్యోతి రమణ,పి.అలివేలమ్మ , శ్రీమతి సుమిత్రమ్మ, ఆగపోగు కుమార్,పెద్దిరాజు, రాజశేఖర్ గౌడ్, సుగురు లక్ష్మి ,కవిత, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమ్మైక్యత కోసం ప్రాణత్యాగాల కైనా సిద్ధం

భారత్లో ఉన్న ముస్లింలను బిజెపి నిందించడం తగదు

ముస్లింలను బీసీలో చేర్చడం

కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకోవడం విడ్డూరం

ముస్లిం ఐకాస అధ్యక్షులు, అయూబ్ ఖాన్

అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం ఐకాస అధ్యక్షులు, అయూబ్ ఖాన్

అమరచింత మే 4. ప్రభాతవార్త : పహాల్గంలో ఉగ్రవాదులు దాడి చేయడం సిగ్గుచేటని దేశ సమ్మైక్యత కోసం ముస్లింలు ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉంటారని ముస్లిం ఐకాసాధ్యక్షులు, ఆయు బ్ ఖాన్ అన్నారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదులు జరిపిన దాడులు దేశవ్యాప్తంగా ముస్లిం సంఘాలు ఖండిస్తున్న బిజెపి నాయకులు భారత్ లో ఉన్న ముస్లింలను నిందించడం సరైన పద్ధతి కాదని ఆయన హితువు పలికారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బిల్లులో ముస్లింలకు చోటు కల్పిస్తే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకోవడం తగదని ఆయన అన్నారు. ముస్లిం మైనార్టీలు విద్య, ఉద్యోగ సామాజిక రాజకీయ రంగాలలో వెనుకబాటుకు గురయ్యారని జస్టిస్ సచార్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిపాసులు మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు పాసు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అలాగే ఉగ్రవాదులను ఎదుర్కొన్నందుకు కేంద్ర ప్రభుత్వం యువతకు ఆర్మీలో ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐకాస నాయకులు, తౌఫిక్, పాషా, అషు, నిస్సార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

వ్యవసాయ కార్మిక సంఘం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు

ఆత్మకూర్ మే 4 ప్రభాతవార్త : దేశంలోని కూలీలకు అన్నం పెట్టే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమేపీ ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తీవ్రస్థాయిలో ఆరోపించారు. వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశం ఆదివారం రోజు ఆత్మకూరు పట్టణంలో జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఉద్దేశపూర్వకంగానే నిధుల్లా కోటాలో కోత విధిస్తూ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్రలు పండుతోందని దేశంలోని కార్పొరేటర్ రంగాలకు మాత్రం లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేసేందుకు వెనకాడకుండా కూలీలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన హితోపలికారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా గత ఎన్నికల సమయంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి కూలీకి 12,000 చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ నేటి వరకు కనీసం కూలీలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ఉపాధి హామీ పథకానికి సంబంధించి దేశవ్యాప్తంగా కూలీలు ఐకమత్యంగా నిలవాలని కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కుట్రలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాల్లో ఉధృతంగా పాల్గొనాలని ఆయన హితవుపలికారు అంతేకాకుండా కార్మిక సమస్యల కోసం మే 20వ తేదీన తలపెట్టినటువంటి దేశ బాధ్యత సమ్మెకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖనిజ సంపదను దోచుకునేందుకే ఆపరేషన్ కగార్..

-కులగణన ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలి .. -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 04 ప్రభాతవార్త:దేశంలో అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను నిర్వహిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే చెబుతున్న బిజెపి ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా మావోయిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కర్రెగుట్ట చుట్టూ భారత బలగాలను దింపి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను పొట్టన పెట్టుకుంటుందని ఆయన విమర్శించారు. ఇప్పటికే 400 మంది పైగా ఆదివాసులను చంపివేశారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపడుతామని చెప్పినప్పటికీ నిర్దిష్ట సమయం చెప్పకపోవడం అంతర్యం ఏమిటో చెప్పాలని అన్నారు. చిత్తశుద్ధితో ఎప్పటి లోపు చేస్తారో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్క్ బోర్డ్ ఆస్తులను పరిశ్రమ నేతలకు అప్పగించేందుకే సవరణలు తీసుకువచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటే పూర్తిస్థాయిలో అమలు చేసిందని మిగతా వాటిని అమలు చేయడం లేదని ఆయన అన్నారు. మే 7 తారీఖు నుండి రాష్ట్రంలో ప్రపంచ అందాల పోటీలు నిర్వహిస్తామని, దాని ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అందాల పోటీ ద్వారా పాశ్చాత్య, సంస్కృతి రాజ్యమేలుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, దేశనాయక్, గీత, ఆంజనేయులు, జిల్లా నాయకులు అశోక్, ఎం.శ్రీనివాసులు, ఈశ్వర్, నరసింహ, శివ, వర్మ, మధు, కాశన్న, శివరాం, సురేష్, కుర్మయ్య, నాగరాజ్‌గౌడ్, రవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపత్ కుమార్‌ను కలిసిన అలంపూర్ న్యాయవాదులు



సంపత్ కుమార్ ని శాలువాతో సత్కరించిన న్యాయవాదులు

అలంపూర్ మే 4ప్రభాతవార్త : అలంపూర్‌కు స్పెషల్ జ్యూడిసియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు మంజూరు చేసింది. నూతన జిల్లాలు ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణలోని అన్ని తాలూకా కోర్టులలో అదనపు కోర్టులు ఏర్పాటు చేయడం జరిగింది. అలంపూర్లో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేయక పోవడంతో తర్వాత కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయిన తర్వాత న్యాయశాఖ మంత్రి కూడా ఆయనే కావడంతో అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరు కలిసి ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్‌ను కలిసి అలంపూర్ లో కోర్టు ఏర్పాటు అయినప్పటి నుండి ఒకే కోర్ట్‌తో న్యాయసేవలు అందించడం జరుగుతుందని,కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండంతో కక్షిదారులకు న్యాయసేవలు అందడం ఆలస్యం కావడం జరుగుతుందని వివరించడం జరిగింది. అందుకు స్పందించిన సంపత్ కుమార్ తెలంగాణ న్యాయ శాఖ మంత్రి రేవంత్ రెడ్డి ద్రుష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం అలంపూర్ తో కలిపి మొత్తం 13 జిల్లాలలో 20 చోట్ల స్పెషల్ జ్యూడిషయల్ మేజిస్ట్రేట్ అఫ్ సెకండ్ క్లాస్ కోర్టులను రెగ్యులర్ కోర్టులు గా మంజూరు చేస్తూ జి ఓ నెంబర్ ఎం ఎస్ 36ను న్యాయ శాఖ కార్యదర్శి విడుదల చేసారు. సంపత్ కుమార్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకొని వెళ్లడంతో అలంపూర్‌లో అదనపు కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం శాంతినగర్ లోని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను క్యాంప్ కార్యాలయంలో న్యాయవాదులు కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసారు.

కొరటికల్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ముఖ ద్వార ప్రతిష్టాపన

కొరటికల్లో రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న టీ షాట్ సిఇఓ

ఉప్పునుంతల మే 4 ప్రభాతవార్త : మండలంలోని కొరటికల్ గ్రామంలో భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో ఆదివారం ఘనంగా ముఖద్వార స్థంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ధ్వజ దాతలుగా కొరటికల్ గ్రామస్తులు, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోని టిశాట్ సంస్థ సీఈఓ బోధనపల్లి వేణుగోపాల్‌రెడ్డి ఆయన సతీమణి శిరీష నడుం బిగించారు. వారి ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా ధ్వజ స్థంభాన్ని స్థాపించారు. గ్రామ ప్రజలు ప్రత్యేకపూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవాద్యాలు, భక్తి గీతాలతో సందడి చేశారు. వేద పండితుల మంత్రఘోషల మధ్య ధ్వజస్థంభాన్ని పూజించి ప్రతిష్ఠించడం జరిగింది.గ్రామప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, మన పూర్వీకుల ఆచారసంప్రదాయాలను మన భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని, ఎల్లమ్మ తల్లిని నమ్ముకున్న ప్రతీ ఒక్కరికి ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగాలని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులంతా ధ్వజ దాతల సేవాభావాన్ని అభినందించారు. కార్యక్రమం పూర్తిగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆప్త మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన క్లాస్మేట్స్

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న క్లాస్‌మేట్స్

అయిజ మే 4 ప్రభాతవార్త : గట్టు మండలం, గంగి మాన్ దొడ్డి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రాముడు గత 3నెలల క్రితం విద్యుత్ షాక్ ప్రమాదంలో ఆకస్మాత్తుగా మరణించారు ఇందులో భాగంగా రాముడు కుటుంబానికి అండగా నిలబడేందుకై అయిజ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 10 టెన్త్ క్లాస్మెంట్లు 2002 బ్యాచ్ సంబంధించిన మిత్రులు 60 వేల రూపాయలు రాముని భార్య పిల్లలకు అందించడం జరిగింది. భవిష్యత్తులో పిల్లల చదువుల నిమిత్తం ఏవైనా సహాయ సహకారాలు ఉన్న తాము అండగా ఉంటామని కుటుంబానికి భరోసా ఇచ్చారు కార్యక్రమంలో క్లాస్మేట్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు .

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న

టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు అధికారి

మల్దకల్ మే 4 ప్రభాతవార్త : ఆదిశేల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామి వారి శేషమాస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా దేవాలయ విశిష్టత గురించి ఆలయ చైర్మన్ వివరించారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీశేషదాసుల ఆరాధన ఉత్సవాలు

మల్దకల్ మే 4 ప్రభాతవార్త :మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల 140వ ఆరాధనోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ శేషదాశ వంశీయులు దీరేంద్ర దాసు, రాఘవేంద్రదాసు, శశాంక, విష్ణు ఆధ్వర్యంలో సేవా ట్రస్ట్ వారు పూర్వారాధన సందర్భంగా ధన్వంతరి హోమం నిర్వహించారు. అలాగే శ్రీశేష దాసులకు గ్రామానికి చెందిన దామ పార్వతమ్మ శంకరయ్య దంపతులు నూతన రథాన్ని తయారు చేయించగా రథాంగ హోమం నిర్వహించి దాతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాససాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చారి, దేవాలయం చైర్మన్ పట్వారి అరవిందరావు, భీమసేన చారి, మధుసూదనాచారి, ప్రసన్న ,రమేష్ ,ఎంఏఓ వెంకటేశ్వరరావు , మోహన్ రావు రామాచారి ,బాబురావు ,భక్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మల్దకల్ మే 4 ప్రభాతవార్త : 2004 05 విద్యా సంవత్సరానికి గాను మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. మల్దకల్ జడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వారికి విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి వారికి ఘనంగా సన్మానం చేశారు. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శించుకుని అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కోదండరామిరెడ్డి రిటైర్డ్ ఎంఏఓ మేరమ్మ వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, వనజ, సరోజ, భాస్కర్ పాపన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా డీకే అరుణ జన్మదిన వేడుకలు

అమరచింత, మే 4 ప్రభాతవార్త :పాలమూరు ఎంపీ, డీకే అరుణ జన్మదిన వేడుకలు ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కట్ట దగ్గర బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య, బిజెపి సీనియర్ నాయకులు, మీరు రాజు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే మున్సిపల్ కేంద్రంలోని కురువ వీధిలో చిన్నారులకు పలకలు, పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి

ఉప్పునుంతల, మే 4 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించే సమ్మర్ క్యాంపును సద్వినియోగ పరుచు కోవాలని జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు, కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. 15 రోజులపాటు నిర్వహించే సమ్మర్ క్యాంపులో బేసిక్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, గేమ్స్ పైన అవగాహన శిబిరాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. 15 రోజులపాటు ప్రతినిత్య

క్షీణికావేశంలో ప్రేమ జంట ఆత్మహత్య

రాజాపూర్, మే 4 ప్రభాతవార్త : క్షీణికావేశంలో ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నరేపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఎస్సై శివానంద్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎట్టి జంగయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు ఎట్టి శివప్రసాద్ (17) గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. వీరిద్దరికీ వయస్సు లేకపోవడంతో తల్లిదండ్రులు నచ్చజెప్పి, వచ్చే సంవత్సరం పెళ్లి చేస్తామని బుజ్జగించారు. ఆదివారం మధ్యాహ్నం ఏమైందో తెలియదు కానీ యువతీ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎట్టి శివప్రసాద్ ఓ వ్యవసాయ పొలం పశువుల కొట్టంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్న వయస్సులో ఇద్దరు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు చెప్పిన మాటలు యువతి యువకుడి విని ఉంటే బ్రతికేవారని గ్రామస్తులు చర్చించుకున్నారు. మృతదేహాలను పోలీసులు జడ్చర్ల ఆసుపత్రికి తరలించారు. యువకుడి తండ్రి జంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శివానంద్ తెలిపారు.

'నీట్'' పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు

పరిశీలించిన జిల్లా ఎస్పీ డి జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, మే 4 ప్రభాతవార్త: నీట్ (యూజీ) పరీక్షల సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంవిఎస్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా పోలీసు అధికారి డి. జానకి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు" తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ట్రాఫిక్ సిబ్బందిని నియమించామని చెప్పారు. కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని మోహరించామని వెల్లడించారు. అంతేగాక, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు నిర్భయంగా పరీక్షలకు హాజరయ్యేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

జడ్చర్ల, మే 4 ప్రభాతవార్త: నవాబ్ పేట మండలం కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సంజీవ రెడ్డి తల్లి మరణించారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డిని మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా.సి. లక్ష్మారెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మాజీ మంత్రి వెంట నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లికి ఆర్థిక సాయం అందించిన రాఘవేందర్

రాజాపూర్, మే 4 ప్రభాతవార్త : సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీలో పాత్లావత్ భిక్యా నాయక్ కూతురు భారతి వివాహానికి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేందర్ నాయక్, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు నాయక్, మండల జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్, రాందాస్ నాయక్, గోపాల్ నాయక్, చిల్యా నాయక్, బాబ్యా నాయక్, లక్ష్మణ్‌నాయక్, నార్య నాయక్, పెంట్యా నాయక్, రూప్‌సింగ్ నాయక్, శివకుమార్ నాయక్, వీరేష్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణుల కోసం ట్రస్ట్ ఆర్థిక సహాయాలు

-రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, మే 4 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్థికంగా వెనకబడ్డ వారికి విద్య, వైద్య సేవలు అందించేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడు ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన బలగం చిన్నవెంకటయ్యకు, బెక్కెర ముదివెంటి బాలమ్మ లకు ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యాల బారిన పడ్డ కుటుంబాలకు ట్రస్ట్ అండగా నిలుస్తుందన్నారు. ఆర్థికంగా వెనుకబడ్డ ప్రతిభ గల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మట్ట నాగయ్య, యాకాలభీమయ్య, బిఆర్ఎస్‌పార్టీ బీసీ సెల్ ప్రధానకార్యదర్శి శేఖర్‌గౌడ్, కర్నే జగన్నాథం, ప్రభు, కర్నే రామచంద్రయ్య, కంఠం గాలయ్య, కంఠం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

కల్వకుర్తి, మే 4 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ పరిధిలో భగీరథ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సగరుల మూలపురుషుడు అయిన భగీరథ మహర్షి జయంతి సందర్భంగా స్థానిక సగర సంఘం నేతలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యానగర్‌లో భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ముఖ్య నేతలు బృంగి ఆనంద్‌కుమార్, కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, సగర సంఘం నేతలు పోలీస్ దుర్గయ్య, టౌన్ గౌరవ సలహాదారు పి.రాజు, జిల్లా కోశాధికారి, పట్టణ అధ్యక్షులు రొట్టే రాజు, జిల్లా యువజన అధ్యక్షుడు వావిలాల రాకేష్ సాగర్, పట్టణ యువజన అధ్యక్షుడు భరత్, అరుణ్ ఎం.శ్రీకాంత్, శ్రీకాంత్, మరియు జిల్లా, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల రక్షణ కోసం 20న సమ్మె

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటంరాజు పిలుపు

మహబూబ్‌నగర్, మే 4 ప్రభాతవార్త: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.జగన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ నిర్వహించారు. ముఖ్య వక్తగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటంరాజు హాజరై ప్రసంగిస్తూ బ్రిటిష్ వాడి కాలంలో వచ్చిన సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పోరాడే హక్కు, బేరసారాల హక్కులను బిజెపి కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని. 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కొడులుగా తెచ్చిందన్నారు. హక్కుల రక్షణకై మే 20న సమ్మెలో సకల కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చా ర సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ.రాములు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్యలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు పోరాడే సాధించుకున్న అనేక హక్కులను కాలరాస్తున్నారు. ఆదాని, అంబానీల మాదిరిగా దేశంలో 200 మంది ఆగర్భ శ్రీమంతులు పెట్టుబడిదారులుగా, ప్రపంచంలో మూడవ కుబేరుడు ఆధాని ప్రపంచంలో నిలుస్తున్నారని. సంపాదన వికేంద్రీకరించాలని సంపదపై పన్నులు విధించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26,000 అమలుపరచాలని. ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రావిటీ అమలు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ రైల్వే విధానాలను రద్దు పరచాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలని మోడీ కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మే 20న జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు సంపూర్ణంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో సిఐటియు నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కమరాలి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చిత్రాలేఖనం శిక్షణ ప్రారంభం

బిజినేపల్లి, మే 4 ప్రభాతవార్త : పాలెం శ్రీ తోటపల్లి సుభ్రమణ్యం హైస్కూల్‌లో ఆదివారం ఉచిత చిత్రాలేఖనం శిక్షణ కార్యక్రమం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల, కాలేజీ స్టూడెంట్స్ 30 రోజుల పాటు చిత్రలేఖనంపై శిక్షణ పొందన్నట్లు వివరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి శిక్షణ ప్రారంభించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు కోరారు. ఈ కారక్రమంలో ఏ.చంద్రశేఖర్, ఆర్.నర్సింహారావు, బోనాసి రామస్వామి, కె.మధుసూదన్, కె. జగతరెడ్డి, ప్రమోద్‌కుమార్‌లు పాల్గొన్నారు. కోచింగ్ ట్యూటర్స్‌గా బోనాసి తిరుపతయ్య, బాదం సురేష్‌లు విధులు నిర్వహిస్తున్నారు.

సైక్లింగ్‌తో కండరాలు పటిష్టం

మక్తల్, మే 4 ప్రభాతవార్త: క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం ద్వారా మానవుడి శరీరంలోని కండరాలు మరింత పటిష్టంగా మారుతాయని, అందుకే ప్రతి రోజూ సైక్లింగ్ తప్పనిసరిగా చేయాలని సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్ పట్టణంలో సండే ఆన్ సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులచే సైక్లింగ్ యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు గాను స్థానిక మినీ స్టేడియం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా సైక్లింగ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులకు జ్ఞాపికలను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రాఘవేందర్, రమేష్ కుమార్, లక్ష్మణ్, అఖిల, లావణ్య, పల్లవి, రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

పెబ్బేరు మే 4 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం కొత్త సుగురు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేష్ తమ్ముడు రమేష్ సాత్విక వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట పెబ్బేరు మండల పార్టీ ప్రెసిడెంట్ వనం రాములు, సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ నాయుడు, పెద్దింటి వెంకటేష్, మాజీ సర్పంచ్ గోవింద్, మధు, రంగ దాస్, రాజశేఖర్, సాయినాథ్, సత్యా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, ఎండి మజీద్, మీడియా సెల్ అధ్యక్షుడు వడ్డే రమేష్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

రెండు రెవెన్యూ బృందాల నియామకం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సదస్సులు

అందుబాటులో హెల్ప్ డెస్క్, వెరిఫికేషన్ బృందాలు

కలెక్టర్ విజయేందిర బోయి

కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్,మే4 ప్రభాతవార్త: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా పైలట్ ప్రాతిపదికన జిల్లాలోని మూసాపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సదస్సుల నిర్వహణ కోసం రెండు రెవెన్యూ బృందాలను నియమించామన్నారు. ఈ బృందాలు షెడ్యూల్‌ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు అందుబాటు లో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తా రని అన్నారు. ప్రతి రోజు ఒక్కో బృందం ఒక గ్రామం చొప్పున రోజుకు రెండు గ్రామాలలో సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. ఈనెల 5వ తేదీ నశక్రా పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో, తునికిని పూర్ గ్రామంలో గ్రామ పంచా యతీ కార్యాలయంలో, ఈ నెల6 వ తేదీన జానంపేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, వేముల గ్రామంలో రైతు వేదిక వద్ద, ఈ నెల 7 వ తేదీన పోల్కంపల్లి గ్రామంలో రైతు వేదికలో, సంకల్మద్ది గ్రామంలో రైతు వేదికలో ఈ నెల 8వ తేదీన కొమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నందిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఈనెల 9వ తేదీన మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నిజాలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈ నెల 12 వ తేదీన తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, దాసరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఈనెల 13వ తేదీన కనకాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించమున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ భూ సంబంధిత పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్,, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, సరిహద్దు సమస్యలు, పార్ట్ బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు, పట్టా లేకుండా ప్రభుత్వ భూములు కబ్జా కలిగిన వివరాలు సేకర ణతదితర భూ సమస్యలను సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వమే నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి సహకారం అందించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ బృందాలను, దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన జరిపేలా వెరిఫికేషన్ బృందాలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. భూ సమస్యలు కలిగిన రైతులు, ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

అధైర్య పడొద్దు మీకు నేనున్నా

రెడ్‌క్రాస్ సొసైటీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అరుణమ్మ భరోసా

అనాథ పిల్లల మధ్య..అరుణమ్మ బర్త్ డే సెలెబ్రేషన్స్

చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ మే 4, ప్రభాతవార్త: మహబూబ్ నగర్ లోని ఇండియన్ రెడ్ క్రాస్ సోసిటీ వారి సన్నిధి ఆవాసంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఆప్యాయంగా పిల్లలను పలకరిస్తూ కేక్ తినిపించారు. అనంతరం పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ప్రతి ఏటా ఆశ్రమంలో తన జన్మదిన వేడుకలు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తనకు కొత్త అనుభూతిని సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. సన్నిధి ఆశ్రమం అభివృద్ధికి తన వంతు పూర్తిగా సహకారం అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇక్కడ చదువుకునే పిల్లలు అందరు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. మాకు ఎవరు లేరు అని మీరు బాధపడొద్దు.. మీకు నేను ఉన్నానంటూ భరోసాని ఇచ్చారు. ఏ కష్టం వచ్చిన మీకు నావంతు సాయం చేస్తానని చెప్పారు. వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, యువజన విభాగం నాయకుడు కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో.. పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

గోపల్ దీన్నే బట్లదీన్నే పైలెట్ గ్రామాలలో

ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు

మరో 15 ఇండ్లు బేస్మెంట్ మట్టం పూర్తయిన ఇండ్లు

నిర్మి స్తున్న ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

ఇటిక్యాల ,మే 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గత జనవరి 26వ తేదీన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తూ మండలానికి ఒక గ్రామం పైలట్ ప్రాజెక్టు గ్రామంగా గ్రామాలను ఎంపిక చేశారు. అయితే ఇటిక్యాల మండలంలో గోపల్ దిన్నె ఎర్రవల్లి మండలంలో బట్లదీన్నె గ్రామాలను అధికారులు ఎంపిక చేశారు. గోపల్ దీన్నే గ్రామంలో 55 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయగా ఇందులో 24 మంది లబ్ధిదారులకు ఇండ్లను నిర్మించుకునేందుకు ముగ్గు పోయగా ఇప్పటివరకు 8 మంది లబ్ధిదారులు బేస్మెంట్ మట్టం పూర్తి చేసుకున్నారని వీరిలో ముగ్గురికి మొదటి బిల్లు 1 లక్ష రూపాయలను లబ్ధిదారుల అకౌంట్లలో జమ అయినట్లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. మరో 2 ఇండ్లు బేస్మెంట్ మట్టం పూర్తయ్యే దశలో ఉన్నాయని కాగా 3 నెలలు అవుతున్న ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించకపోవడంతో ఆ గ్రామానికి కేటాయించిన ఇండ్లను ఇతర గ్రామాలకు కేటాయించేందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లబ్ధిదారుల నుండి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు ఆర్థిక స్తోమత.స్థలం ఇబ్బందులు ఉన్నందున అలాంటి 10 మంది లబ్ధిదారుల నుండి ఇష్టపూర్వకంగా అంగీకార పత్రం వారు అధికారులకు రాసి ఇచ్చినట్లు కార్యదర్శి తెలిపారు. అంతేకాక మరో 7 మంది లబ్ధిదారులు ఇంటిలో ఇద్దరికీ భూమి ఎక్కువగా ఉండటం. ఆ కుటుంబాలలో ఉద్యోగం ఉండటం వలన 7 గురిని ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుండి పూర్తిగా అనర్హులుగా గుర్తించి తొలగించడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. అదేవిధంగా బట్ల దీన్నే గ్రామం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాగా ఆ గ్రామంలో 48 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 22 ఇండ్లను బేష్ మట్టం నిర్మాణాలకు ముగ్గు పోయగా ఇందులో 6 ఇండ్లు బేస్ మట్టం పూర్తయినట్లు ఇద్దరికీ మొదటి విడత కింద బిల్లు 1 లక్ష రూపాయల ను లబ్ధిదారుల అకౌంట్లలో జమ అయినట్లు పంచాయతీ కార్యదర్శి నీరేష్ బాబు తెలిపారు. గ్రామంలో 7గురు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను ఇప్పటివరకు ప్రారంభించకపోవడంతో ఆర్థిక స్తోమత స్థల ఇబ్బందులు ఉన్నవారు అంగీకార పత్రం రాసి ఇచ్చినట్లు కార్యదర్శి తెలిపారు. అలాగే 2 ఇండ్లు బేష్ మట్టం పూర్తయ్యే దశలో ఉన్నాయని 12 మందిని అనర్హులుగా గుర్తించి తొలగించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నిరేష్ బాబు వివరించారు.

కందనూలుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ..

సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

బిజినేపల్లి, మే 4 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డా. కూచకుళ్ల రాజేష్ రెడ్డి వెల్లడించారు. పాలెం గ్రామంలో హాక్ దీన్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కెరీర్ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ 3 రోజుల సమ్మర్ క్యాంపు ముగింపు సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు తమ వేసవి సెలవులు వృధా చేసుకోకుండా ఉండేందుకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం పట్ల క్యాంపు నిర్వహకులను ఎమ్మెల్యే అభినందించారు. వేసవి సెలవుల శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, తమ ప్రతిభకు మెరుగులు దిద్దుకోవాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి శిక్షణ శిబిరాలను ఏర్పాటు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం ప్రాజెక్టు రిపోర్టు కూడా సిద్ధం చేసినట్టు వెల్లడించారు. అతి త్వరలో సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు పాలెం దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్యాంపులో నిర్వహించిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజాద్ నేషనల్ యూనివర్సిటీ హెచ్ఓడి ప్రొఫెసర్ ఎంకెఎం జాఫర్, హాక్‌దీన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ మాజ్, డివిజన్ అధ్యక్షుడు ఎంఏ హమీద్, పాలెం మజీద్ కమిటీ అధ్యక్షుడు హసన్, దర్గా కమిటీ అధ్యక్షుడు జమీల్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నసీర్, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ తీగల సురేంద్ర, పాలెం ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

కౌన్సిల్ తీర్మానం లేకుండా తైబజార్ వేలంపాట సరైనది కాదు..మాజీ ఎమ్మెల్యే

అయిజ,మే 4 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో కౌన్సిల్ తీర్మానం లేకుండా తైబజార్ గురించి నిర్ణయం తీసుకుంటే ప్రజలకు సమస్యలు రావచ్చని అందుకే అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న మూడు మున్సిపాలిటీలో తైబజారు నిర్ణయాన్ని వాయిదా వేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ స్పష్టం చేశారు ఆదివారం అయిజ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఇందులో భాగంగా అయిజ మునిసిపాలిటీ తో పాటు నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు ఇప్పటికే అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో గ్రామాలు మరియు మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు తీసుకొస్తామని తెలిపారు అనంతరం మండల పరిధిలోని టీటీ దొడ్డి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ శ్రీ దేవమ్మ గంగమాత విగ్రహ ప్రతిష్ట ప్ర కార్యక్రమంలో మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి పాల్గొన్నారు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మి కాంతారావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయన్న, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, మరియు కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

రెవెన్యూ సదస్సులను ప్రజలు

సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సర్వే నెంబర్లలో సవరణ (2ఎ.విస్తీర్ణం, 2బి.భూమి వివరణ సంక్రమించిన విధానం/భూమి స్వభావం, 2సి.ప

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, మే4 : షాద్‌నగర్ పట్టణంలోని గంజ్‌లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నాయకుడు మన్నె జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జి, చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చలివేంద్రం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, జమ్మూద్‌ఖాన్, కొమ్ము కృష్ణ, నర్సింహులు, ప్రదీప్ మరోటియా, భరత్ లోహటి, వాసు, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

– ఎంఈఓ మనోహార్

షాద్‌నగర్‌రూరల్, మే4, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఫరూఖ్‌నగర్ మండల ఎంఈఓ మనోహార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 5వ తేది నుంచి 19వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులలో ఇండోర్, అవుట్‌డోర్ క్రీడాలు, తదితర కోర్సులు నేర్పించడం జరుగుతుందన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్, వెలిజర్ల ప్రాథమి ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మండల పరిధిలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శారీరకంగా, మానసింగా ధృడం కావాలని ఆయన తెలిపారు.

బిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

షాద్‌నగర్,ప్రభాతవార్త, మే4 : బీఆర్ఎస్ యువ నాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడులకను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహ్మ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చిన్నయాదగిరి, నందిగామ శ్రీనివాస్, కొండ మల్లేష్, సుశాంత్, పిట్టల మల్లేష్, పిల్లి సాయి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

సంవిధాన్ అభియాన్

ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.డి.ఇబ్రహీం.

షాద్‌నగర్ రూరల్, మే4, ప్రభాత వార్త : జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే నేటి నుంచి కేశంపేట మండలంలో సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. మొదటగా కొనయపల్లి సంతాపూర్ గ్రామాల్లో కార్యక్రమాలు జరుగుతాయని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నాట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమ ముఖ్యఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు: ఎస్ఐ యాదగిరి



దుద్యాల్, మే 4, ప్రభాతవార్త: రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దని దుద్యాల ఎస్సై యాదగిరి రైతులకు సూచించారు. ధాన్యం ఆరబెట్టడానికి రైతులు కష్టాలు పడుతున్నారని,అలాఅని రోడ్లపైధాన్యంఆరబెట్టడం వల్ల రాత్రిపూట నల్లని తార్పాలిన్ కవర్లు కప్పి ఉంచడం వలన వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి తీవ్ర గాయాలు,చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. రైతులు తమ స్వలాభం కొరకు రోడ్లపై ధాన్యం ఆరబోసి వాహనదారులకు, వారి కుటుంబాలకు తీవ్ర నష్టం జరిగే విధంగా చేయవద్దని కోరారు. పొలాల పక్కన ఉన్న ఖాళీ స్థలాల ు చదు ు చేసుకుని ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు.

బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

దుద్యాల్, మే 4, ప్రభాతవార్త: దుద్యాల్ మండల పరిధిలోని దుద్యాల్ – లింగంపల్లి వెళ్లే ప్రధాన రహదారి నుండి రక్త మైసమ్మ తండాకు వెళ్లే సుమారు 1.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ ప నులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ లు శంకుస్థాపన చేశారు. రూ.1.62 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ ప నులు చేపడుతున్నట్లు తెలిపారు. ప నులలో నాణ్యత పాటించాలని, రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం గౌడ్, ఖాజ, కృష్ణయ్య, సత్యనారాయణ, ఖలీల్ పాషా, ముజీబ్, పాకాల రాములు, హర్యానాయక్, నరేష్, వెంకటయ్య ు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

ధారూరు, మే4, ప్రభాతవార్త: కొ నుగోలు కేంద్రాల ు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాంపూర్, గట్టేపల్లి, గ్రామాలలో పిఎసిఎస్ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు కొ నుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. దళారుల ు నమ్మిమోసపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ హరిదాస్పల్లి చైర్మన్ రాం రెడ్డి ,సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్,బాబా ఖాన్,వైస్ చైర్మ్ల, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జైపాల్ ,వాణి శ్రీ, శోభమాణిక్యం,ప్రతాప్,శమిమ్‌పాష,సాయన్న,మాజీప్రజా ప్రతినిధులురాజేందర్,పాండునాయక్‌రమేష్‌కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొదించుకోవాలి

ఘట్‌కేసర్, మే4, ప్రభాతవార్త: విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిభిరాలతో వారిలో సృజనాత్మకత పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉపాధి పొందడానికి ఉపయోగపడుతాయని తెలంగాణ గురుకులాల సంస్థ కార్యదర్శి అలుగువర్షిణి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని తెలంగాణసాంఘిక సంక్షేమ గురుకుల లలితకళల పాఠశాలలో జరుగుతున్న వేసవి శిభిరాన్ని ఆమె ఆదివారం సందర్శించారు. ప్రిన్సిపాల్ ఆమెకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా శిభిరంలో విద్యార్థులు నేర్చుకున్న విభాగాల నుంచి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి విచ్చేసి ప్రదర్శనను తిలకించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు వేసిన ఆమె చిత్రలేఖన ం పోటోను ఆమెకు బహుకరించారు ఈకార్యక్రమంలో సంస్థ ఆర్థిక కార్యదర్శి కిరణ మ్మయి, సంయుక్త కార్యదర్శులు సంతోష, గీత, సక్రునాయక్, శారద, రజిని, భీమయ్య, నిర్మల, విద్యారాణి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, రాము త పాల్గొన్నారు.

ఉచితంగా ప్రభుత్వ కళాశాలకు సామాగ్రి అందజేసిన దాత

తలకొండపల్లి మే4,ప్రభాత వార్త : తలకొండపల్లి ప్రభుత్వ కళాశాలకు సాయం చేయాలనే ఉద్దేశంతో అడిగిన వెంటనే సామగ్రి అందించడం అభినందనీయమని కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి అన్నారు. కాన్వెంట్ విద్యకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో గుణాత్మక విద్యనందిస్తున్నారనీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కు ఆఫీసులో కూర్చోవడానికి ప్రిన్సిపాల్ టేబుల్ మరియు ఇతర సామాగ్రిని అడగడంతో వెంటనే గ్రామం,మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన నల్లబోల్ సుమన్ రెడ్డి గారిని సాయం కోరడంతో తక్షణమే స్పందించి రూ,30,000 రూపాయల విలువ గల సామాగ్రి కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి కి అందజయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ డ్రైవ్,ఇన్చార్జి లైబ్రేరియన్ జి.షణ్ముఖరెడ్డి మాట్లాడుతూ నల్లబోల్ సుమన్ రెడ్డి ని వారి సేవలను గుర్తు చేసుకుంటూ సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో సమాజ సేవలు చేయాలని, నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు, జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. మీ సేవలు అభినందనీయం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేశారని తెలిపారు.

కళాశాలకు ఉచితంగా ఫర్నీచర్ అందజేసిన నల్లబోయిన సుమన్ రెడ్డి

బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల నిబద్ధతపై విస్తృత ప్రచారం

నవాబుపేట ఎప్రిల్ 4,ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పట్ల బిజెపి నిబ్ధతపై ఆ పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఆయన పట్ల వ్యవహరించిన తీరును ఎండగడుతూ బిజెపి చేసిన కార్యక్రమాలను ఏకరువు పెడుతూ దళిత మేధావులను, నాయకులను కలిసి వారు చేసిన కార్యక్రమాలను వివరుస్తూ బిజెపి అంబేద్కర్ ఇజానికి వ్యతిరేకం కాదని చెప్పకనే చెబుతున్న తీరు కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా పార్టీ నాయకులు ప్రజా క్షేత్రంలో దళితులను కలిసి ముచ్చటిస్తున్న దృశ్యాలు కపిస్తున్నాయి. వారు ఇదివరకు ఆయా పార్టీలు అంబేద్కర్ పట్ల వ్యవహరించిన తీరును బిజెపి చేసిన కార్యక్రమాలను విరిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోది అంబేద్కర్ ఆశయాలకు ప్రధాన్యతనిస్తూఅంబేద్కర్ జీవితానికి సంబంధించిన ప్రదేశాలను కోట్లాది రూపాయల వెచ్చించి పంచతీర్థాలుగా అభివృద్ధి చేశామని, వాటిని చారిత్రక సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిద్ధినట్లు చెబుతున్నారు. భీమ్ యాప్‌ను కూడా పిఎం ప్రారంభించారని తెతిపారు. గణతంత్ర దినోత్సవ శకటం కూడా ఏర్పాటు చేసి నిబద్ధతను చాటామని వివరిస్తూన్నారు. 2015 సెప్టెంబర్ 30 న అంబేద్కర్ స్మారక పోస్టల్ సాంప్‌ను విడుదల చేశామని తెలిపారు. ఆయన ఆలోచన విధానాలను గౌరవించి సాధికారత, సామాజిక న్యాంపై ఆయన చేసిన పోరాటానికి గుర్తుగా మోది ప్రభుత్వం అంబేద్కర్ నేషనల్ మెమోరియల్‌ను ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.

మండల కేంద్రంలో దళితులతో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

అంబేద్కర్ స్ఫూర్తిగా కీలక చట్ట సవరనలు చేశామని పౌరసత్వ సవరన చట్టం (2019) ఈ చట్టం ద్వారా తూర్పు పాకిస్తాన్ (ఇప్పటిబంగ్లాదేశ్) నుండి వచ్చిన దళిత శరణార్థులకు ఉపశమనం కల్పించామని వివరించారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించేలా నారీశక్తి వందన అధినిమం చట్టాన్ని తీసుకువచ్చి సాధికారత, సమానత్వమనే అంబేద్కర్ లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. వెనకబడిన వర్గాలకు మంత్రివర్గ స్థాయి ప్రాతినిధ్యం కోసం 27 మంది ఒబిసి మంత్రులకు చోటుకల్పించామని చెబుతున్నారు. 2015 లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరుపుకునేందకు మోది నాయకత్వంలో నవంబర్ 26 తేదినా రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకునే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారత న్యాయ వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన అంబేద్కర్ సేవలకు గుర్తింపుగా సుప్రీంకోర్టుతో పాటు న్యాయ మంత్రిత్వ శాఖలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయించి నిబద్ధత చాటుకున్నామని తెలిపారు. 1952లో అప్పటి ప్రధాన మంత్రి ప్రత్యక్ష పర్యావేక్షణలో మరో పార్టీతో కలిసి అంబేద్కర్‌ను ఓడించేందుకు యత్నించిందని వారు ఆరోపణలు చేశారు. అదేవిధంగా రాజ్యాంగ సభకు ఎన్నిక నాటి అధికార పార్టీ కుట్రలు చేసిందని వివరించారు. నాడు అంబేద్కర్‌కు జరిగిన అవమానాలు, నేడు బిజెపి చేస్తున్న కార్యక్రమాలను దళిత మేధావులకు, నాయకులకు వివరిస్తూ దళితులను మచ్చిక చేసుకునేందుకు పార్టీ యత్నిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. కాలం ఏ నిర్ణయిస్తుందో వేచి చూడాలి.

జనగణనతో పాటు కులగణన చారిత్రాత్మకం

ఘట్‌కేసర్, మే 4, ప్రభాతవార్త: జనగణనతో పాటు కులగణన చేయాలని ప్రధానమంత్రినరేంద్రమోడీచారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ఓబీసీ మోర్చ రాష్ట్రప్రధానకార్యదర్శి నందనం దివాకర్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్లెక్సీకి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్‌ల అధ్యక్షుతన జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మోడీకి క్షీరాభిషేకం చేశారు. అంబేద్కర్ విగ్రహ ం ఆవరణలో నినాదాలు చేస్తూ జనగణన, కులగణనకు నిర్ణయం తీసుకోవడం పట్లమోడీకి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. నతో పాటు కులగణన ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు–మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు–మాజీ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అచ్చిని నర్సింహ్మ, ఓబీసీ మోర్చ జిల్లా అధ్ యక్షులు మహేందర్‌యాదవ్, బిజెపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేశ్‌నాయక్, ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగళ్ల మహేశ్, రాష్ట్ర నాయకులు గుండ్ల అంజనేయులు, కాలేరు రామోజీ, ఎదుగని శ్రీరాములు,మాజీజిల్లా ఉపాధ్యక్షులుకంభంలక్ష్మారెడ్డి, గుండ్లబాల్ రాజ్,పల్లె మధుసూధన్‌గౌడ్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి ,నాయకులు కొమ్మిడిదామోదర్‌రెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, చెల్లక శ్రీధర్, సత్యనారాయణ, గాయరు రాజు, మన్యం, అనిల్‌గౌడ్, సాయిరాం, భాస్కర్‌గౌడ్, కట్ట మధుసూధన్‌రెడ్డి, సుదర్శన్, మహిళా మోర్చ నాయకురాలు మమతశర్మ, రేఖసోని పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలేక ఇబ్బంది పడుతున్న రైతులు

పూడూరు, మే 4, ప్రభాతవార్త : ఆ గ్రామానికి చెందిన వ్యవసాయ బావులకు ఐదు రోజులుగా త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా లేదు.దీంతో త్రాగు,సాగు నీటి కటకట ఏర్పడింది.ఈ విషయాన్ని పలుమార్లు సంబందిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఇది ఎక్కడోకాదు.వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రానికి సుమారు నాల్గు కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడికొండ గ్రామానికి చెందిన వ్యవసాయ రైతుల సమస్య.గత ఐదు రోజులకింద గాలివానకు గ్రామానికి చెందిన పంటపొలాకు సరఫరా అయ్యే లెవెన్‌కెవి విద్యుత్తు వైరు తెగిపడింది.ఈ విషయాన్ని గ్రామానికి చెందిన పలువురు విద్యుత్తుశాఖ అధికారులకు విన్నవించారు.అయితే అధికార యంత్రాంగంనుండి స్పందనరాకపోవడంతో గత ఐదురోజులుగా 8 వ్యవసాయ క్షేత్రాలతోపాటు,ఈ ప్రాంత రైతులకు కనీసం సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాకూడా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దీంతో త్రాగునీటితోపాటు సాగునీటి సమస్య ఏర్పడి పొలాల్లోని పంటలు ఎండుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపించారు.ఈ విషయంపై ఫోన్‌ద్వారా విద్యుత్తుశాఖ డిఇకి సమాచారం ఇస్తే స్పందించలేదని,ఎఇకి విన్నవిస్తే గ్రామానికి చెందిన ప్రధాన రహదారి ప్రక్కల ఉన్న చెట్లను గ్రామస్తులు తొలగిస్తే విద్యుత్తు సరఫరా చేసేందుకు సులువుగా ఉంటుందని ఉచిత సలహా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేధన చెందారు.దీంతో చేసేదేమిలేక తామే రోడ్డు పక్కల ఉన్న విద్యుత్తు స్తంభాల వైర్లను తాకే చెట్లను గత రెండురోజులుగా నరికివేస్తున్నట్లు మేడికొండ గ్రామానికి చెందిన రైతులు మేకలకాడినర్సింలు, ఎల్లయ్య,సత్యయ్య,ఇబ్రాహీం,తదితరులు తెలిపారు. సంబందిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పంట పొలాలకు విద్యుత్తు సరఫరా చేసి సాగునీటి సమస్యను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రక్కన స్తంభాలకింద ఉన్న చెట్లను తొలగిస్తున్న రైతులు

రైతు ముంగిట్లో అన్నదాతలకు శాస్త్రవేత్తల అవగాహన

మాడ్గుల,మే4,ప్రభాతవార్త:–

రైతు ముంగిట్లోనే శ్రాస్త్రవేత్తలు ఉండనున్నట్లు మాడ్గుల వ్యవసాయ అధికారి అరుణకుమారి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్‌వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలునేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు ఆమనగల్ డివిజన్ పరిధి లోని ఆయా రైతు వేదికల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మరియు ఇన్చార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి అరుణకుమారి తెలిపారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త మరియు ప్రొఫెసర్ల బృందం మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోని రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు మరియు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ నెల 7వ తేదీన మాడుగుల రైతు వేదికలో కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్‌గ్రామం మండలం నందు రైతులకు అవగాహన కార్యక్ర మాలు మొదలవుతున్నాయి ఈ కార్యక్రమానికి ఆమనగల్ డివిజన్ పరిధిలోగల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్‌ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం ఆయా గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు, గ్రామపంచాయతీ కార్యాలయాల కు విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఈవ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా ఎంపీ అరుణమ్మ జన్మదిన వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మే 4 : మహబూబ్‌నగర్ ఎంపీ డీకె అరుణ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యుడు పాపన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలోని చైతన్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్‌సింగ్, లష్కర్ నాయక్, కొందుర్గు మండల శాఖ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, చౌదరిగూడ మండల శాఖ అధ్యక్షుడు ఎదిర రాజు, చేగు సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గనేష్, రంగన్న గౌడ్, కుడుముల బాల్‌రాజ్, ఆంజనేయులు, అనిల్‌కుమార్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి, కడవత్ రాజు, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వెలిజర్లలో వడగళ్లు, గాలులతో వరిపంట నేలమట్టం

నష్టపరిహారం చెల్లించాలని రైతుల వినతి

షాద్‌నగర్, ప్రభాతవార్త, మే4 : ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా నేలమట్టమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పంటలను పరిశీలించి, ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించాలని కోరారు. గ్రామానికి చెందిన రైతు దొడ్డల రాములమ్మ తనకున్న మూడున్నర ఎకరాలలో లక్షా యాభైవేల రూపాయల పెట్టుబడితో వరి సాగు చేశానని, పంట చేతికి వచ్చే సమయంలో గాలి, వడగండ్ల వర్షంతో పూర్తిగా నాశనమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పంటనష్టంతో తనకు భారీగా ఆర్థిక నష్టం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రభావిత ప్రాంతాలను సర్వే చేసి నష్ట పరిహారం చెల్లించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌడాపూర్ మే4 ప్రభాతవార్త : చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004 2005లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని, ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్క ృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అంజయ్య, రమేష్, వెంకట్ రెడ్డి, సంగీత, వీరేషం, కృష్ణయ్య, సందీప్,శ్రీశైలం,శ్రీనివాస్ రెడ్డి,మల్లికార్జున్, శశిదర్,తదితరులు మాట్లాడుతూ, అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 20 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

సిఎం సహాయనిధి పేదలకు వరం

కేశంపేట మే 4 ప్రభాతవార్త : సీఎం సహాయనిధి పేద ప్రజల పాలిట వరం లాంటిదని అన్నారు షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్. కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మకు మంజూరైన 33 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అ